VC NEWS

# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ శనివారం 10 మే 2025

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 291

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



గిరిజనులు రేవంత్ సర్కార్ తీపి కబురు..

4లో





## త్రివిధ దళాలతో ప్రధాని భేటీ

2లో

# భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు

- 26 ప్రాంతాల్లో డ్రోన్ దాడుల్ని తిప్పికొట్టిన భారత్
- విమానాశ్రయాలు, సైనిక కేంద్రాలపై ప్రయోగించినవి నిర్వీర్యం
- శ్రీనగర్ ఎయిర్‌పోర్ట్, అవంతీపొరా ఎయిర్‌బేస్ సురక్షితం
- మూడోరోజూ దద్దరిల్లిన సరిహద్దు
- పంజాబ్, కశ్మీర్‌లలోని నగరాల్లో బ్లాకౌట్
- చొరబాట్లకు యత్నించిన ఏడుగురు ఉగ్రవాదుల హతం
- ప్రాదేశిక సైన్యం సేవల వినియోగానికి అనుమతి
- భద్రతపై అమిత్ షా, రాజ్‌నాథ్ సమీక్షలు
- సరిహద్దు గ్రామాల జనం ఇళ్లలోనే ఉండాలని ఆదేశాలు
- పాక్ మనపైకి పంపిన 300-400 డ్రోన్లు తుర్కియే దేశానివే
- పౌర విమానాలే రక్షణ కవచంగా పాక్ దుశ్చర్యలు

దాయాది దేశం పాకిస్థాన్‌కు మళ్లీ భంగపాటు తప్పలేదు. రెండు దేశాల సరిహద్దు ప్రాంతాల్లో శుక్రవారం పగటిపూట కాస్త ప్రశాంతత నెలకొన్నా చీకటి చిక్కబడిన తర్వాత మరోసారి భారత్‌పై దుస్సాహసానికి ఒడిగట్టింది.

# ధాన్యం సేకరణలో ప్రభుత్వం విఫలం



జిల్లాకు ముగ్గురు మంత్రుల ఉన్నా శూన్యం

ఎక్కడి సమస్యలు అక్కడే అన్నచందంగా పాలన

స్థానిక ఎన్నికల్లో సత్తాచాటి బుద్ధి చెబుతాం

ఖమ్మం పర్యటనలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

2లో..



2లో..

## పాక్ మత విద్వేషాలు రెచ్చగొట్టే యత్నం

### గురుద్వారాలపై దాడులకు చెక్

అబద్ధాల ప్రచారంతో ప్రపంచాన్ని నమ్మించే యత్నం

విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ



## పాక్ పై భారత్ "ధర్మయుద్ధం"

ఐక్యంగా ఉండి భారత సైన్యానికి అండగా నిలబడుదాం.

మిస్ వరల్డ్ పోటీలను వాయిదా వేయాలి.

యుద్ధ వాతావరణంలో అందాల పోటీలు నిర్వహించడం తప్పుడు సంకేతం.

జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.

ఆపరేషన్ సిందూర్ కు మద్ధతుగా తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ.

3లో

## అవసరమైతే నేనూ సరిహద్దుకు వెళతా

యుద్ధంలో నా సేవలు అందిస్తా

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటన



2లో..

## హైదరాబాద్ వేదికగా అతివల అందాల పోటీలు

నేడు గచ్చీబౌలి స్టేడియంలో ప్రారంభం

తెలంగాణ సంస్కృతీ,సంప్రదాయాలకు పెద్దపీట

ఆకట్టుకోనున్న కళారూపాల ప్రదర్శనలు

రామాచారి బృందంతో అందెశ్రీ తెలంగాణ గీతాలాపన

ఇప్పటికే నగరానికి చేరుకున్నసుందరీమణులు

మిస్‌వరల్డ్-2024 క్రిస్టినాకు ఘనంగా స్వాగతం

ప్రపంచ దేశాల నుంచి హైదరాబాద్ నగరానికి విచ్చేసే సుందరీమణుల ఆహ్వానం కోసం రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో ఈనెల 3వ తారీఖు నుంచి 9వ తారీఖు వరకు కూచిపూడి, భరతనాట్యం, పేరిణి, కథక్, డప్పులు, బాజాభజంత్రీలు, మంగళ వాయిద్యాల తో కూడిన బృందాలతో స్వాగతం పలికేలా ఏర్పాటు- చేయడం జరిగింది.



2లో..

వేగుచుక్క

# ఆర్మీ హెడ్ క్వార్టర్స్..

## విమానాశ్రయాలు లక్ష్యంగా దాడులు



న్యూఢిల్లీ: భారత్‌లోని సరిహద్దు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని గురువారం రాత్రి పాకిస్తాన్ డ్రోన్ దాడులకు తెగబడిందని, అయితే వాటిని ధీటుగా భారత సైన్యం తిప్పికొట్టిందని రక్షణశాఖ తెలిపింది. ఆపరేషన్ సింధూర్ కు సంబంధించి భారత ప్రభుత్వం వివరాలు వెల్లడించింది. జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్‌లోని 36 ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని 300 నుంచి 400 డ్రోన్లతో పాక్ ఈ దాడులకు పాల్పడినట్లు భారత విదేశాంగ శాఖకార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. పాకిస్తాన్ తన పౌర విమానాలను రక్షణ కవచాలుగా ఉపయోగిస్తోందని వెల్లడించింది. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ.. కర్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లతో కలిసి విలేకరుల సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. భారత గగనతల రక్షణ వ్యవస్థలను పరీక్షించడం, నిఘా సమాచార సేకరణే లక్ష్యంగా ఈ దాడులు జరిగాయని తెలిపారు. భారత సరిహద్దుల్లో పాక్ ఉల్లంఘనలకు పాల్పడుతోంది. పాక్ దాడులను డ్రోన్లతో తిప్పికొట్టాం. పశ్చిమ సరిహద్దు ప్రాంతంలో పాక్ దాడులకు పాల్పడింది. లేహ్ నుంచి సర్‌క్రీక్ వరకు 36 చోట్ల దాడులు చేసింది. కైనటిక్, నాన్ కైనటిక్ సాధనాలతో భారత్ పాక్ దాడుల్ని తిప్పికొట్టింది. పాక్ డ్రోన్లన్నీ టర్కీకి చెందినవి గుర్తించాం. బఠిండా సైనిక స్థావరంపై దాడికి యత్నించారు. అయితే, పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టాం అని కల్నల్ సోఫియా ఖురేషి వెల్లడించారు.భారత మిలిటరీ బేస్‌లు టార్గెట్‌గా పాక్ దాడులు జరిగాయని సోఫియా ఖురేషి తెలిపారు. ఉత్తర ప్రాంతంలోని 26 ప్రదేశాలు టార్గెట్‌గా పాక్ దాడులు చేసిందని, పాక్ డ్రోన్లను భారత బలగాలు కూల్చివేశాయని వెల్లడించారు. ఇక, ఎయిర్ ఫోర్స్ వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ చెప్పిన వివరాల ప్రకారం భారత్ దాడిలో పాక్‌కు తీవ్ర నష్టం కలిగింది. పౌర విమానాలను కవచంగా చేసుకుని పాక్ దాడి చేసింది. కరాచీ-లాహోర్ మధ్య విమానాలు తిరుగుతున్నాయి. మన వాయుసేన ఎంతో సంయమనం పాటిస్తోంది. ఎయిర్ స్పేస్ మూసివేసినట్లు పాక్ తప్పుడు ప్రచారం చేస్తోందిని వ్యోమికా సింగ్ తెలిపారు.

ఇక, విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రి ఇచ్చిన వివరాల ప్రకారం.. గత రాత్రి పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలకు దిగింది. పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టాం. పలు భారత నగరాలు లక్ష్యంగా పాక్ దాడులు చేసింది. నిన్నటి దాడుల్లో పాకిస్థాన్‌కే ఎక్కువ నష్టం జరిగిందని అన్నారు. ప్రధానంగా ఆర్మీ హెడ్ క్వార్టర్లు, విమనాశ్రయాలు లక్ష్యంగా పాక్ దాడులు చేసిందన్నారు. సరిహద్దుల వెంట నిరంతరంగా పౌరులపై కాల్పులు సాగిస్తోందన్నారు. వీటన్నింటిన సైన్యం ధీటుగా ఎదుర్కొందన్నారు. ప్రాథమిక నివేదికల ప్రకారం తుర్కియేకు చెందిన 'ఆసిస్‌గార్డ్ సోంగర్' డ్రోన్లను ప్రయోగించినట్లు తెలిసిందన్నారు. కల్నల్ సోఫియా ఖురేషి అందించిన వివరాల ప్రకారం.. భారత్‌లోని సరిహద్దు జిల్లాలపై పాకిస్థాన్ డ్రోన్, క్షిపణి దాడులకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అమృత్‌సర్‌లోని ఓ గ్రామంలో పంటపొలాల్లో గురువారం పేలని పదార్థాలను అధికారులు గుర్తించారు. అనంతరం సైన్యానికి సమాచారం అందించారు. వాటిని సేకరించిన భారత సైన్యం.. విజయవంతంగా నిర్వీర్యం చేసింది. ఆపరేషన్ సిందూర్'తో భారత్-పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇకపోతే గురుద్వారాలపై దాడి చేయడం ద్వారా మతపరమైన ఉద్రిక్తతలకు పాక్ యత్నించిందని, అయితే దీనిని కూడా తిప్పికొట్టామని మిస్రీ తెలిపారు. ఇకపోతే అనేక రకాలుగా దుష్ప్రచారాలు, ఫేక్ వార్తల ప్రచారంతో పాక్ హంగామా సృష్టిస్తోందన్నారు. పాక్ రెచ్చగొట్టే చర్యలకు దీటుగా బదులిచ్చేందుకు కేంద్రం అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. అన్ని అత్యవసర వ్యవస్థల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది. ఈ క్రమంలో వరుస భేటీలు జరుగుతున్నాయి. తాజాగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. డైరెక్టర్ జనరల్ ఆఫ్ బీఎస్ఎఫ్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ సీఐఎస్ఎఫ్, హోంశాఖలోని సీనియర్ అధికారులతో భేటీ అయ్యారు. సరిహద్దుల్లో , విమానాశ్రయాల్లో భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సమావేశానికి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ కూడా హాజరయ్యారు. కేంద్రమంత్రి నివాసంలో ఈ భేటీ-జరిగింది. చొరబాటు- ఘటనలు చోటు-చేసుకుంటు-న్న తరుణంలో పాక్‌తో సరిహద్దు పంచుకుంటున్న ఆయా రాష్ట్రాలు ఇప్పటికే కీలక చర్యలు చేపట్టాయి. మన దేశంలోకి చొరబాటుకు యత్నించిన పాకిస్థాన్‌కు చెందిన వ్యక్తిని పంజాబ్ సరిహద్దు వద్ద బీఎస్ఎఫ్‌కు చెందిన జవాన్లు హతమార్చిన సంగతి తెలిసిందే. రాజస్థాన్‌లో 1,037 కిలోమీటర్లున్న పాక్ సరిహద్దును మూసివేశారు. ఎవరైనా సరిహద్దుల వద్ద అనుమానాస్పదంగా వ్యవహరిస్తే.. కాల్చివేసేలా ఉత్తర్వులు జారీ చేశారు. జమ్మూకశ్మీర్‌లోని సాంబ జిల్లాలో సరిహద్దు దాటి చొరబడేందుకు పాక్ ఉగ్రవాదులు చేసిన ప్రయత్నాలను బీఎస్ఎఫ్ తిప్పికొట్టింది. కనీసం ఏడుగురు ఉగ్రవాదులను మట్టు-పెట్టినట్లు- ఆ వర్గాలు వెల్లడించాయి. పాకిస్థాన్ నేడు కూడా నియంత్రణ రేఖకు ఆవలివైపు నుంచి భారీస్థాయిలో షెల్లింగ్ కొనసాగిస్తోంది. ముఖ్యంగా ఉరి, జమ్మూకశ్మీర్ ప్రాంతాల్లో వీటి తీవ్రత ఎక్కువగా ఉంది. చాలామంది ప్రజలు ఇప్పటికే ఈ ప్రాంతాల్లో ఇళ్లు

## విశాఖ-అబుదాబి మధ్య విమాన సర్వీస్

న్యూఢిల్లీ: ఏపీ ప్రజలకు మరోశుభవార్త అందించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి అబుదాబి, బెంగళూరు, భువనేశ్వర్ ప్రాంతాలకు కొత్త విమాన సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి. ఈ విషయాన్ని కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రకటించారు. విమానయాన సర్వీసుల విస్తరణతో రాష్ట్రమంతటా కనెక్టివిటీని పెంచేందుకు కొత్త విమానాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. విశాఖపట్నం- అబుదాబి మధ్య జూన్ 13 నుంచి విమాన సర్వీసులు ప్రారంభమవుతాయని మంత్రి వెల్లడించారు. ఈ విమాన సర్వీసులు వారానికి నాలుగు రోజుల పాటు- నడుస్తాయని పేర్కొన్నారు. అలాగే, విశాఖ- భువనేశ్వర్ విమాన సర్వీసు జూన్ 12 నుంచి ప్రారంభం కానున్నట్లు- తెలిపారు. ఈ సర్వీసుల ద్వారా ఏపీ, ఒడిశా మధ్య సంబంధాలు బలోపేతమవుతాయని

పేర్కొన్నారు. విజయవాడ - బెంగళూరు మధ్య ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ సర్వీసులు జూన్ 2 నుంచి ప్రారంభమవుతాయని మంత్రి తెలిపారు. ఈ సర్వీసుల ద్వారా ఏపీ రాజధాని ప్రాంతాన్ని భారతదేశంలోని

## దేశం కోసం వీరమరణం పొందాడని కితాబు

**అమరావతి:** భారత్ - పాకిస్థాన్ యుద్ధ భూమిలో వీరమరణం పొందిన తెలుగు జవాన్ మురళీ నాయక్ కుటుంబాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోన్‌లో పరామర్శించారు. దేశ రక్షణలో పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం కల్లితండాకు చెందిన మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మురళీ నాయక్ తల్లిదండ్రులు జ్యోతిబాయి, శ్రీరాం నాయక్‌లతో ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు. మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన మురళీ

త్యాగాన్ని దేశమంతా గుర్తుపెట్టుకుంటుందన్నారు. 25 ఏళ్ల వయసులోనే దేశం కోసం అమరుడైన మురళీ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. వీరజవాన్ మురళి తల్లిదండ్రుల ఆవేదన తీర్చలేనిదని.. వారు ధైర్యంగా ఉండాలని కోరుతున్నానని సీఎం చంద్రబాబు అన్నారు.

ఆపరేషన్ సిందూర్‌లో వీర మరణం పొందిన జవాన్ మురళీ నాయక్ త్యాగాన్ని భారత జాతి ఎన్నడూ మరచిపోదని డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. జమ్ము కశ్మీర్ సరిహద్దుల్లో శత్రు మూకలతో పోరాడి మరణించిన మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా కల్లి తండాకు చెందిన ఈ యువ జవాన్ దేశ రక్షణకు అంకితమై, సమర భూమిలో అమరులయ్యారన్నారు. ఈ వీరుడి తల్లితండ్రులు జ్యోతి బాయి, శ్రీరామ్ నాయక్, ఇతర కుటు-ంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆ కుటుంబానికి భరోసా ఇస్తుందని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

## భారత్-పాక్ ఉద్రిక్తతల మధ్య అందాల పోటీలు

**హైదరాబాద్:** భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో మిస్ వరల్డ్ పోటీలకు భారీగా భద్రతా ఏర్పాట్లు చేశారు. అలాగే నగరంతో పాటు విమానాశ్రయం, పోటీలు నిర్వహించే ప్రాంతాల్లో భద్రతనుకట్టుదిట్టం చేశారు. ఉద్రిక్తతల నేపథ్యంలో పోటీల నిర్వాహక సంస్థ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఒత్తిడికి గురవుతున్న వేల రాష్ట్ర ప్రభుత్వం ఆయా దేశాల నుంచి వచ్చిన వారందరి భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. అయితే, హైదరాబాద్‌లోని వ్యూహాత్మక సంస్థల భద్రత, సామాన్య ప్రజల రక్షణకు అత్యంత ప్రాధాన్యమివ్వాల్సి ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో మిస్ వరల్డ్ పోటీలకు మూడు వారాలపాటు- పూర్తిస్థాయి భద్రత పెద్ద సవాల్కానుంది. ఈ నేపథ్యంలో కేంద్రం సూచనల మేరకు నడుచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. గురువారం నాటి పరిస్థితులను చూసి పాకిస్థాన్‌లో ఉన్న అమెరికా పౌరులు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఆ దేశ అధ్యక్షుడు ట్రంప్ సూచించారు. దాంతో మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ సైతం పోటీలను కొనసాగిస్తే తలెత్తే సమస్యలపై ఆలోచిస్తోందని, అంతర్జాతీయంగా అభిప్రాయాలను సేకరిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వంతోనూ ఎప్పటికప్పుడు చర్చిస్తోందని తెలిసింది. మిస్ వరల్డ్ వేడుకలకు 116 దేశాల నుంచి అందాల భామలు రావాల్సి ఉండగా.. గురువారం సాయంత్రానికి 109 మంది వచ్చినట్లు ప్రభుత్వం తెలిపింది. ఇంకా స్పాన్సరర్లు, అంతర్జాతీయ మీడియా రావాల్సి ఉంది.

# ధాన్యం సేకరణలో ప్రభుత్వం విఫలం



**ఖమ్మం:** ధాన్యం కొనుగోళ్లు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. రుణమాఫీ కూడా చేయలేకపోయారు. ఒక్క జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారు, మన ప్రభుత్వం పోయాక ముగ్గురుకి పదవులు వచ్చాయి..అయినా సమస్యలు మాత్రం తీరడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తొందర్లోనే స్థానిక ఎన్నికలు వస్తాయని, స్థానిక ఎన్నికల్లో సీరియస్‌గా పోటీ- చేస్తామని కేటీఆర్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 50 ఏళ్లు మోసపోయాం అని, మళ్లీ మోసపోవద్దని కేసీఆర్ చెప్పారని.. కానీ తాత్కాలికంగా మోసపోయాం అని పేరొన్నారు. ధాన్యం కొనుగోళ్లు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని, రుణమాఫీ కూడా చేయలేకపోయిందని మండిపడ్డారు. రైతుబంధు మొదటి పంటకే గతి లేదు అని ఎద్దేవా చేశారు. పేదలకు అండగా నిలిచేది బీఆర్ఎస్ మాత్రమే అని కేటీ-ఆర్ చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లాలో పర్యటించిన కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. పాకిస్థాన్‌తో యుద్ధ వాతావరణం ఉంది, రాజకీయాలు మాట్లాడాల్సిన సమయం కాదు ఇది. సీతారామ ప్రాజెక్టును కేసీఆర్ నిర్మాణం చేపట్టారు. డిప్యూటీ- సీఎం భట్టి మధిరలో గెలవడానికి బాండ్ పేపర్ మీద సంతకాల చేసి నీటికి వచ్చిన వాగ్దానాలు చేశారు. 125 ఏళ్ల చరిత్ర గలిగిన పార్టీ అని భట్టి చెప్పారు.. ఇప్పుడు ఆ హామీలు ఏమయ్యాయి. 17 నెలల తర్వాత వున్న స్కీములు పోయాయి. ఇప్పుడు కేసీఆర్ కిట్ పోయింది. రైతుబంధు మొదటి పంటకే గతి లేదు. ఫ్రీ బస్, తులం బంగారం అన్నారు.. ఎటుపోయాయి. ఖమ్మం జిల్లా అంతా మార్పు అన్నారు. ఇప్పుడు ఏమి అయ్యింది' అని కేటీ-ఆర్ ప్రశ్నించారు. అయిదేళ్లు మేము ప్రక్కకు ఉంటాము. ఆరు గ్యారెంటీ-లు, 420 హామీలు ఇచ్చారు. వాటిని మేము వదిలిపెట్టేది లేదు. రేవంత్ రెడ్డి మాదిరిగా ఏ సీఎం కూడా ఇలా మాట్లాడలేదు. ఢిల్లీకి పోతే రేవంత్ రెడ్డిని దొంగల మాదిరిగా చూస్తున్నారు అని అంటు-న్నారు. నిజమే రేవంత్ రెడ్డి దొంగే కదా. ఓ సీఎం అలా మాట్లాడవచ్చా. రేవంత్ రెడ్డిని చూస్తే కేంద్రం దొంగలా చూస్తోంది. ఒక్క ఓటు-కి శిక్ష అయిదేళ్లు. తొందర్లోనే స్థానిక ఎన్నికలు వస్తాయి, సీరియస్‌గా పోటీ- చేస్తాం. నాయకులూ ప్రజల్లో ఉండాలి, ధాన్యం కల్లాల వద్ద మనమే ఉండాలి. ఇక్కడ ఎమ్మెల్యేని గెలిపించాం, కాంగ్రెస్ లో చేరారు. భద్రాచలం ఉప ఎన్నిక వస్తుంది, ఉమ్మడి జిల్లా క్యాడర్ భద్రాచలం

వెళ్లి గెలిపించుకుందాం. 50 ఏళ్లు మోసపోయాం, మళ్ళీ మోసపోవద్దని కేసీఆర్ చెప్పారు కానీ.. తాత్కాలికంగా మోసపోయాం. పేదలకు అండగా నిలిచేది బీఆర్ఎస్ మాత్రమే అని కేటీఆర్ చెప్పుకొచ్చారు.

## హైదరాబాద్ వేదికగా అతివల అందాల పోటీలు

**హైదరాబాద్:** మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ నగరం ముస్తాబైంది. శనివారం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం వేదికగా పోటీలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన అందాల భామలు నగరానికి చేరుకున్నారు. 'మిస్ వరల్డ్- 2024' విజేతగా నిలిచిన చెక్ రిపబ్లిక్ సుందరి క్రిస్టినా పిస్కోవా శుక్రవారం వచ్చారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న క్రిస్టినాకు తెలంగాణ అధికారులు ఘనస్వాగతం పలికారు. కళాకారులు సంప్రదాయ రీతిలో ఆమెను స్వాగతించారు. శనివారం కన్నుల పండువగా మిస్ వరల్డ్ 2025 ప్రారంభ ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా మిస్ వరల్డ్ ఈవెంట్ లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సంస్కృతి, సౌందర్యం రెండింటి మేళవింపుగా నిర్వహించనున్న మిస్ వరల్డ్ -2025 ఉత్సవాలను తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంది. తెలంగాణాకు చెందిన వివిధ రకాల జానపద, గిరిజన, శాస్త్రీయ కళలు, హైదరాబాది దక్కని కళారూపాలను ఈ ఉత్సవాలలో సమ్మిళితం చేసి ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ ఖ్యాతిని, సాంస్కృతిక వైభవాన్ని చాటి చెప్పే ప్రయత్నం చేస్తున్నారు.ప్రపంచ దేశాల నుంచి హైదరాబాద్ నగరానికి విచ్చేసే సుందరీమణుల ఆహ్వానం కోసం రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో ఈనెల 3వ తారీఖు నుంచి 9వ తారీఖు వరకు కూచిపూడి, భరతనాట్యం, పేరిణి, కథక్, డప్పులు, బాజాభజంత్రీలు, మంగళ వాయిద్యాల తో కూడిన బృందాలతో స్వాగతం పలికేలా ఏర్పాటు- చేయడం జరిగింది. 24 గంటల పాటు అందుబాటు-లో ఉండి ఈ కళాకారులు ఎయిర్‌పోర్టులో ప్రపంచ సుందరి పోటీలకు విచ్చేస్తున్న సుందరీమణులకు స్వాగతం పలకడం జరిగింది. వారందరూ తెలంగాణ నేల మీద, హైదరాబాదులో కాలిడగానే కుంకుమ తిలకం దిద్ది, హారతులతో వారికి స్వాగతం పలకడం జరిగింది. నేడు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో అత్యంత వైభవంగా జరుగుతున్న ప్రపంచ సుందరి ప్రారంభోత్సవ వేడుకలలో తెలంగాణ సంస్కృతి, కళలు ఆకట్టుకునేలా రూపొందించడం జరిగింది. వాటిలో మొదట తెలంగాణ రాష్ట్ర గీతం ఆలాపనతో ప్రారంభం అవుతాయి. కవి డాక్టర్ అందెశ్రీ రచించిన ఈ గీతానికి, ఆస్కార్ పురస్కార గ్రహీత ఎం.ఎం.కీరవాణి గారు సంగీతాన్ని సమకూర్చగా, ఈ పాటని ఈ ప్రపంచ సుందరి వేడుకలలో ప్రముఖ గాయకుడు, శిక్షకుడు కొమాండూరి రామాచారి శిష్య బృందం 50 మంది బృంద గీతంగా ఆలపిస్తారు. ఆ తర్వాత కాకతీయుల కాలం నుండి తెలంగాణ శాస్త్రీయ నృత్య రీతిగా ఖ్యాతి గడించిన పేరిణి నాట్య ప్రదర్శన అత్యంత వైభవంగా జరగనుంది. 250 మంది మహిళా కళాకారిణులు పేరిణి లాస్య సంప్రదాయాన్ని అనుసరించి ఈ నృత్యాన్ని ప్రదర్శించబోతున్నారు. దీనికి శ్రీ పేరిణి సందీప్ నృత్య దర్శకత్వం వహించగా, ప్రముఖ సంగీత నిపుణుడు ఫణి నారాయణ గారు స్వరాలు సమకూర్చడం జరిగింది. దాదాపు పది నిమిషాల పాటు- జరిగే ఈ పేరిణి నాట్యం లో సౌందర్యం, సంస్కృతి, స్త్రీల సాధికారత అంశాలు ప్రధానంగా ఉదహరించడం జరిగింది. దాంతోపాటు- కళాకారులు అందరూ కలిసి నక్షత్రం ఆకారం లో, సీతాకోకచిలుక ఆకారాన్ని, అలాగే మిస్ వరల్డ్ లోగో ఆకృతిని కూడా తమ విన్యాసాల లో భాగంగా ప్రదర్శిస్తారు. ఆ తర్వాత ప్రపంచ దేశాల నుంచి విచ్చేసిన సుందరీమణుల పరిచయ కార్యక్రమానికి ప్రారంభ సూచికగా, ఖండాల వారీగా తెలంగాణ జానపద, గిరిజన కళారూపాల ప్రదర్శనలతో ప్రారంభమవుతాయి. వాటిలో భద్రాచలం గోదావరి పరివాహక ప్రాంతానికి పట్టు-గొమ్మగా నిలిచిన కొమ్ము కోయ కళాకారులు శ్రీ రామకృష్ణ బృందం ప్రదర్శన ఉంటు-ంది. ఆ తర్వాత ఆదిలాబాద్ ప్రాంతం నుంచి గోండు జాతి ప్రజల విశిష్ట కళారూపం గుస్సాడీ కళా ప్రదర్శన శ్రీ కత్లే శ్రీధర్ బృందంతో మరొక ఖండానికి సంబంధించిన సుందరీమణులు వేదిక కి పరిచయం అవుతారు. అలాగే తెలంగాణ జానపద సంప్రదాయానికి నిలువెత్తు నిర్వచనంగా నిలిచే డప్పులు ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కార గ్రహీత శ్రీ అందే భాస్కర్ బృందంతో, తెలంగాణ గిరిజన వైభవానికి ప్రతీకగా నిలిచే బంజారా మహిళల విన్యాసాలు శ్రీమతి స్వప్న బృందంతో ప్రదర్శనకి వస్తాయి. ఆ తర్వాత తెలంగాణ గ్రామీణ పల్లె జీవన ప్రతీకగా నిలిచిన ఒగ్గుడోలు కళా విన్యాసాలు ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కార గ్రహీత శ్రీ చౌదరపల్లి రవి కుమార్ బృందంచే ప్రదర్శితమవుతోంది. ఈ కళారూపాలు అన్నింటి మేళవింపుగా ముగింపు ఉంటుంది. ఇలా సౌందర్యం, సంస్కృతి రెండు కలగలిసిన వేడుకగా ఈ ప్రారంభోత్సవ సంబరాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించింది.

## పాక్ మత విద్వేషాలు రెచ్చగొట్టే యత్నం

న్యూఢిల్లీ: భారత్‌లోని ప్రార్థన స్థలాలనుపాకిస్థాన్ లక్ష్యంగా చేసుకుంటోందని విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు. ప్రధానంగా గురుద్వారాలపై దాడి చేయడం ద్వారా మత విద్వేషాలు రెచ్చగొట్టే యత్నం చేసిందని అన్నారు. అయితే దీనిని భారత్ తిప్పికొట్టిందని అన్నారు. పాక్ తన దుశ్చర్యలను అంగీకరించే బదులు.. భారత్‌పై దుష్ప్రచారం చేస్తోందన్నారు. ఇటువంటి తప్పుడు ప్రచారాల్లో ఆ దేశం ఆరితేరిందని మండిపడ్డారు. పాకిస్థాన్‌లోని నన్కానా సాహిబ్ గురుద్వారాను

భారత్ లక్ష్యంగా చేసుకున్నట్లు తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసిందని, ఇది మరో పచ్చి అబద్ధమని ఖండించారు. మత విద్వేషాలను రెచ్చగొట్టే ఉద్దేశంతో ఈ ఘటనలకు మతపరమైన రంగును పులిమేందుకు దాయాది దేశం యత్నిస్తోందని భారత నగరాలు, పౌర సదుపాయాలు, సైనిక స్థావరాలే లక్ష్యంగా పాకిస్థాన్ గురువారం రాత్రి రెచ్చగొట్టే చర్యలకు దిగింది. బఠిండా సైనిక స్థావరం లక్షియంగా డ్రోన్‌లు దూసుకొచ్చాయి. భారత సాయుధ బలగాలు వాటిని తిప్పికొట్టాయి. ఇందులో భాగంగా పాకిస్థాన్‌లోని నాలుగు గగనతల రక్షణ వ్యవస్థలపై దాడులు చేశాం. ఒక ఏడీ రాడార్ వ్యవస్థను భారత డ్రోన్ ధ్వంసం చేసింది. ఈ దాడులను పాకిస్థాన్ అధికార యంత్రాంగం తిరస్కరించడం.. వారి ద్వంద్వ వైఖరిని తెలియజేస్తుందని అన్నారు. నియంత్రణ రేఖ వెంట పాఠశాలలు, ప్రార్థనా మందిరాలే లక్ష్యంగా పాక్ దాడులు చేస్తోంది. పూంచ్‌లోని ఓ స్కూల్ సమీపంలోని ఇంటిపై దాడి ఘటనలో ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. కాల్పుల నేపథ్యంలో పాఠశాల సిబ్బంది సహా అనేకమంది స్కూల్ కింద ఉన్న బంకర్లలో తలదాచు కున్నారు. అదృష్టవశాత్తూ ఆ పాఠశాల మూసివేసి ఉండటంతో భారీ ప్రమాదం తప్పింది. దాయాది మరింత దిగజారిందనడానికి ఈ చర్యలే నిదర్శనం అని విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు. ప్రస్తుత భద్రత పరిస్థితుల దృష్ట్యా కర్తార్‌పుర్ సాహిబ్ కారిడార్ సేవలను తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు నిలిపివేసినట్లు- విక్రమ్ మిస్రీ తెలిపారు. అంతర్జాతీయ ద్రవ్యనిధి సమావేశం జరుగుతోందన్న ఆయన.. పాక్‌కు సంబంధించి భారత్ తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తుందన్నారు. తదుపరి నిర్ణయం బోర్డు తీసుకుంటుందని చెప్పారు.

## పాక్‌కు గుణపాఠం..ప్రతి భారతీయుడి లక్ష్యం

లక్నో: పాకిస్థాన్‌కు తగిన గుణపాఠం చెప్పడం ప్రతి భారతీయుడి సంకల్పమని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ అన్నారు. తాజాగా లక్నోలో జరిగిన మహారాణా ప్రతాప్ జయంతి కార్యక్రమంలో మాట్లాడిన ఆయన శత్రుదేశంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. భారత్ - పాక్‌ల మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమైన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోందన్నారు. ఇటీవల దాడుల్లో మరణించిన ఉగ్రవాదుల అంత్యక్రియల్లో పాకిస్థాన్ ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులు పాల్గొనడం అందరం చూశాం. ఇది వారి సిగ్గులేని చర్యకు నిదర్శనం. దాయాది దేశం (శీషశ) ఉగ్రవాదానికి ఆశ్రయం కల్పించడం మాత్రమే కాదు దాన్ని పెంచి పోషిస్తోంది. ఈ విషయం ప్రపంచం మొత్తం కళ్లారా చూసింది. ఉగ్రవాదంతో ప్రత్యక్ష సంబంధాలు ఉన్న పాక్.. ఇప్పుడు దాని ఉనికి కోసం పోరాడుతోంది. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన దారుణం అందరినీ కదిలించింది. ఆ అనాగరిక చర్యకు పాల్పడిన వాళ్లను ఎట్టిపరిస్థితుల్లోనూ వదలకూడదని నరేంద్రమోదీ నిర్ణయించుకున్నారు. ఆ ఘటన జరిగిన నాటినుంచి పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పడమే ప్రతి భారతీయుడి సంకల్పంగా మారింది. మన సాయుధ దళాలు పాక్‌కు తగిన బుద్ధి చెప్పాయి. ప్రపంచం ముందు పాకిస్థాన్ ఒంటరిగా విలపిస్తోందని యోగి అన్నారు. ఈ పరిస్థితుల్లో అందరూ ఐక్యంగా ఉండాలని సాయుధ దళాలకు మద్దతు ఇవ్వాలని పౌరులను ఆదిత్యనాథ్ కోరారు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో భారతీయులంతా బాధ్యతాయుతంగా ఉండాలి. ఇలాంటి సమయంలో వదంతులు వ్యాప్తించే అవకాశాలు ఉన్నాయి. వాటిపై అప్రమత్తంగా ఉంటూ ప్రధాని మోదీనాయకత్వంపై పూర్తి నమ్మకంగా ఉండాలి. ఈ పోరులో భారత్ కచ్చితంగా విజయం సాధిస్తుందని

యోగి ఆదిత్యనాథ్ ధీమా వ్యక్తంచేశారు. మరోవైపు 'ఆపరేషన్ సిందూర్' దెబ్బకు పాక్ అతలాకుతలం అవుతోంది. ఆ దేశ ఆర్థిక పరిస్థితి కూడా అత్యంత దారుణంగా తయారైనట్లు- తెలుస్తోంది. అంతర్జాతీయ సంస్థల నుంచి రుణాల కోసం వెంపర్లాడుతోంది. తమకు ఆర్థికసాయం చేయాలని వేడుకుంటోంది. దీనిపై పాక్ పెట్టిన పోస్టులు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## అవసరమైతే నేనూ సరిహద్దుకు వెళతా

**హైదరాబాద్:** పాకిస్థాన్ తో భారత్ యుద్ధ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక- వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ దొంగ దాడులను ఇండియన్ ఆర్మీ ధీటుగా ఎదుర్కుందని ప్రశంసించారు. పూర్తి స్థాయి యుద్ధమే వస్తే.. అవసరం అయితే వెళ్లి బార్డర్ లో యుద్ధంలో పాల్గొంటానని సంచలన ప్రకటన చేశారు. ఇలాంటి క్లిష్ట సమయంలో మన ఇండియన్ ఆర్మీ సాహసాన్ని చూసి దేశం గర్విస్తోందని తెలిపారు. 'పహల్గాంలో పాకిస్థాన్ ప్రేరేపిత టెర్రరిస్టులు అత్యంత ఘాతుకానికి ఒడిగట్టారు. టెర్రరిస్టులు నిరాయుధులైన వారిని కాల్చి చంపడం అమానవీయ చర్య. హిందూ, ముస్లింల మధ్య విభేదాలు పెంచడానికే ఇలాంటి పని చేశారు. దానికి ప్రతీకారంగా ఇండియా చేస్తున్న స్ట్రయిక్స్ అద్భుతం' అంటూ కొనియాడారు. నేను మిలటరీలో పని చేశా. నాకు యుద్ధం గురించి అవగాహన ఉంది. రఫెల్, డ్రోన్ లను మొన్న ఆపరేషన సింధూర్ లో వాడారు. కామికజెన్ డ్రోన్ లను కూడా వాడారు. మన బార్డర్ లో ఉండి టార్గెట్ ను చేజ్ చేశారు. బార్డర్ ను కూడా క్రాస్ చేయలేదు. హ్యామర్ అనే బాంబులను ఇండియన్ ఆర్మీ ఉపయోగించింది. 100 కిమీ వరకు టార్గెట్ ను సక్సెస్ చేశారు. మన రఫెల్ ను కూల్చేశాం అని పాక్ చేస్తున్న ప్రచారం ఉత్తదే. మన ఇండియన్ ఆర్మీ బలం ఏంటో ప్రపంచం చూసింది. ఇలాంటి సమయంలో అందరూ ఆర్మీకి మద్దతుగా ఉండాలి. ఎలాంటి ఫేక్ ప్రచారాలు నమ్మొద్దు. ఇలాంటి క్లిష్ట సమయంలో రాజకీయాలు చేయబోం.

# భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు

న్యూఢిల్లీ: భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమైన క్రమంలో తాజా పరిణామాలను సమీక్షించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం సాయంత్రం త్రివిధ దళాధిపతులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. డ్రోన్లు, క్షిపణులతో పాకిస్థాన్ దాడులకు తెగబడటం.. భారత్ సైతం వాటిని దీటుగా తిప్పికొట్టిన తరుణంలో ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సమావేశంలో సీడీఎస్ అనిల్ చౌహాన్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ కూడా పాల్గొన్నారు. అంతకుముందు కేంద్ర

హోంమంత్రి అమిత్ షా.. బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్, హోంశాఖలోని సీనియర్ అధికారులతో భేటీ అయ్యారు. సరిహద్దుల్లో, విమానాశ్రయాల్లో భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత ముదురుతున్నాయి. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోన్న పాక్.. ఇప్పుడు మనపై రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోంది. డ్రోన్లు, క్షిపణులతో దాడులకు యత్నిస్తోంది. వీటిని భారత బలగాలు సమర్థంగా తిప్పికొడుతున్నాయి. ఈ పరిణామాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. తాజాగా ఆయన గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో ఫోన్‌లో మాట్లాడారు. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ భద్రతా సన్నద్ధతపై ప్రధాని ఆరాతీసి ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. భద్రతాపరంగా సున్నిత ప్రాంతాలైన కచ్, బనస్కంతా, పటాన్, జామ్‌నగర్‌లో పౌరుల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యల గురించి అడిగారు. ఇవన్నీ పాక్‌తో సరిహద్దు కలిగిన ప్రాంతాలు. ప్రస్తుతం శత్రు దేశం నుంచి దాడుల ముప్పు పొంచి ఉన్న వేళ.. సరిహద్దు జిల్లాల్లో యంత్రాంగం అప్రమత్తమైంది. ఎప్పటికప్పుడు అధికారులు ప్రజలకు సూచనలు జారీ చేస్తున్నారు. మరోవైపు, ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్రం కీలక చర్యలు చేపడుతోంది. ఇప్పటికే రక్షణశాఖ ఉన్నత స్థాయి భేటీ నిర్వహించగా.. ఆర్థిక, హోం, ఆరోగ్య శాఖల్లోనూ వరుస సమావేశాలు జరుగుతున్నాయి. తమ మంత్రివర్గంలోని ఉన్నతాధికారులతో ఆయా కేంద్రమంత్రులు భేటీ అయ్యారు. సరిహద్దు రాష్ట్రాల్లో పరిస్థితులు, ఆర్థికపరంగా సన్నద్ధత, ఆరోగ్య సేవల అందుబాటు- తదితర అంశాలపై చర్చించారు. పాకిస్తాన్ తో యుద్ధ వాతావరణం నేపథ్యంలో కేంద్ర హోం శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా అన్ని రాష్ట్రాల సీఎస్‌లకు లేఖలు రాసింది. 1968 సివిల్ డిఫెన్స్ చట్టంలోని రూల్ 11 వినియోగించుకోవాలని ఆ లేఖలో తెలిపింది. అయితే, రూల్ 11 ప్రకారం సైరన్ వంటి అత్యవసర పరికరాలు కొనేందుకు పూర్తి అధికారం ఇస్తున్నట్లు- ప్రకటించింది. ఇక, అవసరమైతే అత్యవసర అధికారాలు ఉపయోగించుకోవాలని కేంద్ర హోంశాఖ వెల్లడించింది. అయితే, భారత్ లోని సరిహద్దు నగరాల్లో పాకిస్తాన్ దాడి చేస్తుందనే ముందస్తు సమాచారంతో ఇప్పటికే దేశవ్యాప్తంగా ఉన్న నగరాల్లో భద్రతాను పటిష్టం చేశారు. ఇక, ప్రజలను అలర్ట్ చేయడానికి సైరన్ లను ఉపయోగిస్తుంది భద్రతా దళాలు.

వేగుచుక్క

# 14మంది పాక్ వాళ్లను చంపిన తెలుగు జవాన్ మురళీనాయక్..

ఆంధ్రప్రదేశ్: జమ్మూకశ్మీర్‌లో తెలుగు జవాన్ వీరమరణం పొందాడు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ.. జమ్మూకశ్మీర్‌లోని లైన్ ఆఫ్ కంట్రోల్ వద్ద విధులు నిర్వర్తిస్తున్న తెలుగు జవాన్ మురళీ నాయక్ అమరుడయ్యాడు. మురళీ నాయక్ స్వస్థలం సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలంలోని గడ్డం తాండ పంచాయతీ కళ్లితాండ గ్రామం. మురళీ నాయక్ వీరమరణం చెందిన వార్త ఆయన కుటుంబ సభ్యులకు చేరింది. దీంతో కళ్లితాండలో రోదనలు మిన్నంటాయి. ఒక్కగానొక్క బిడ్డ ఇకలేడనే వార్త విని కన్నతల్లి కన్నీరుమున్నీరు అవుతున్నారు.

మురళీ నాయక్ తండ్రి శ్రీరాం నాయక్ కొన్ని కీలక విషయాలను చెప్పారు. తన కుమారుడు చనిపోయేముందు పాకిస్థాన్ శత్రువులు దేశంలోకి అడుగుపెట్టకుండా అడ్డుకుని వీరమరణం పొందాడని తెలిపారు. 14మంది శత్రవుల్ని కాల్చి చంపినట్లు స్థానికులతో కలిసి వివరించారు. ఆయన మాటల్లోనే.. 'మురళీ నాయక్ రెండేళ్ల క్రితం ఉద్యోగంలో చేరాడు.. 2022 నవంబర్ 8న అగ్నివీర్ రిక్రూట్‌మెంట్‌లో సెలక్ట్ అయ్యాక ఉద్యోగంలో చేరాడు.. నాలుగేళ్ల అగ్రిమెంట్ ఉంది.. మురళీనాయక్ 2026 నవంబర్‌లో ముగిసేది. ఇవాళ ఆర్మీవాళ్లు నా భార్యకు ఫోన్ చేశారు.. ఆమెకు హిందీ అర్థం కాలేదు. అప్పుడు మురళీ గురించి మాట్లాడుతున్నారని నాకు ఫోన్ తీసుకొచ్చి ఇచ్చింది. రాత్రి ఫైరింగ్ జరిగింది.. మురళీనాయక్ చనిపోయారని నాతో చెప్పారు. కాల్పుల జరిగిన సమయంలో 14మందిని మురళీనాయక్ చంపాడని.. వాళ్లను ఎటాక్ చేసిన



తర్వాత వెనక్కు తిరిగి వస్తున్నసమయంలో మురళీని ఎటాక్ చేశారనో నాతో ఆర్మీ వాళ్లు అన్నారు. ఇటీవల మురళీనాయక్‌ను ఆర్మీ పంజాబ్ నుంచి జమ్మూ కాశ్మీర్‌కు తీసుకెళ్లింది' అని వివరించారు. 14మంది శత్రువుల్ని మట్టుబెట్టిన తర్వాత అక్కడ ఎవరూ లేరనుకుని వెనుదిరిగిన సమయంలో ఇదంతా జరిగిందని చెబుతున్నారు.

మురళీ నాయక్ మృతి పట్ల ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, పవన్ కళ్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మురళీ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. శ్రీ మురళీ నాయక్ వీర మరణాన్ని జాతి మరచిపోదన్నారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. 'ఆపరేషన్ సిందూర్ లో వీర మరణం పొందిన జవాన్ శ్రీ మురళీ నాయక్ గారి త్యాగాన్ని భారత జాతి ఎన్నడూ మరచిపోదు. జమ్ము కశ్మీర్ సరిహద్దుల్లో శత్రు మూకలతో పోరాడి వీర మరణం పొందిన భారత జవాన్ శ్రీ మురళీ నాయక్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. శ్రీ సత్యసాయి జిల్లా కల్లి తండాకు చెందిన ఈ యువ జవాన్ దేశ రక్షణకు అంకితమై, సమర భూమిలో అమరులయ్యారు. ఈ వీరుడి తల్లితండ్రులు శ్రీమతి జ్యోతి బాయి గారికి, శ్రీ శ్రీరామ్ నాయక్ గారికి, ఇతర కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వ అన్ని విధాలా ఆ కుటుంబానికి భరోసా ఇస్తుంది' అని ప్రకటన విడుదల చేశారు. మురళీ నాయక్ తల్లిదండ్రులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోన్‌లో పరామర్శించారు. దేశ రక్షణలో పెనుకొండ నియోజకవర్గం, గోరంట్ల మండలం, కల్లితండాకు చెందిన మురళినాయక్ ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మురళీనాయక్ తల్లిదండ్రులు జ్యోతిబాయి, శ్రీరాం నాయక్‌లతో ఫోన్‌లో మాట్లాడి సీఎం వారిని పరామర్శించారు.

మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన మురళీ త్యాగాన్ని దేశమంతా గుర్తుపెట్టుకుంటుందని ముఖ్యమంత్రి అన్నారు. 25 ఏళ్ల వయసులోనే దేశం కోసం అమరుడైన మురళీ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని సిఎం తెలిపారు. వీరజవాన్ మురళీ తల్లిదండ్రుల ఆవేదన తీర్చలేనిది అయినా.. ధైర్యంగా ఉండాలని ముఖ్యమంత్రి వారిని కోరారు. మురళీ నాయక్ తల్లిదండ్రులకు మంత్రి సవిత రూ.5 లక్షల చెక్కు అందజేశారు. వీరజవాను మురళీ నాయక్ కుటుంబాన్ని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఫోన్లో పరామర్శించారు. మురళీ నాయక్ తల్లిదండ్రులు శ్రీరాం నాయక్, జ్యోతీబాయి లతో ఫోన్‌లో మాట్లాడారు.. ధైర్యంగా ఉండాలన్నారు.

# భారతమాతకు వీర తిలకం దిద్దడమే "ఆపరేషన్ సింధూర్".

**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ.**

**యుద్ధంలో భారత్ విజయం పొందాలని ఆలయంలో పూజలు.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, మే 9:**



ఉగ్రవాదుల నేతుటితో భారతమాతకు వీర తిలకం దిద్దడమే "ఆపరేషన్ సింధూర్" అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ అన్నారు. ఇండియా – పాకిస్తాన్ మధ్య జరుగుతున్నా యుద్ధం నేపథ్యంలో భారత సైన్యనికి, భారత భూబాగానికి, దేశ ప్రజలకు ఎటువంటి నష్టం జరగకూడదని ఈ యుద్ధంలో భారత్ ఘన విజయం సాధించాలని భారతీయ జనతా పార్టీ నగర శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ స్వయంబు నీలకంఠేశ్వర ఆలయంలో ప్రతేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు, కాశ్మీర్ లో పహాల్గం ఘటన తరువాత ప్రతి భారతీయునిలో మరిగిన రక్తనికి, ఆవేదనకు ప్రతీకారంగా ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ పైన భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ నిర్వహించడం అనేది భారత్ శక్తి %–% యుక్తులకు నిదర్శనం అన్నారు. జైషే మహ్మద్, లష్కరే తోయిబా లాంటి ఉగ్ర స్థావరాలపై భారత్ సైన్యం దాడి చేసి దాదాపు 100 మంది ఉగ్రవాదులను అంతమొందించడం జరిగిందన్నారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్నా పాకిస్తాన్ భారత్ చర్యను భరించలేక భారత దేశంపైన, మన పౌరులపైన దాడులకు పాల్పడటాన్ని భారత్ త్రివిధ దళాలు సమర్థవంతంగా తిప్పికొడుతున్నాయన్నారు. పాక్ – భారత్ మధ్య జరుగుతున్నా యుద్దాన్ని మోదీ గారు, రాజ్ నాథ్ సింగ్, అజిద్ దోవల్, త్రివిధ దళలతో ఎప్పటికప్పుడు సమావేశం జరుపుతూ పాకిస్తాన్ కవ్వింపు చర్యలను తిప్పికొడుతు ఉగ్రముఖలను ఆ దేశ ప్రధానిని సైతం పరుగులు పెట్టిస్తుందన్నారు. భారత్ శత్రు దేశాలు మన వైపు కన్నెత్తి చూడాలన్నా ఇక్కడ ఉన్న ఒక్క భారతీయున్ని ముట్టుకోవాలన్నా ఇది ఒక మోదీ గారి హెచ్చరిక అని అన్నారు. భారత్ సైన్యం తలుచుకుంటే పాకిస్తాన్ ను ఇండియా పతంలో లేకుండా చేస్తుందని భారత దేశ ప్రజలందరు మోదీ గారికి కేంద్రప్రభుత్వానికి అండగా ఉన్నారన్నారు. ప్రపంచ దేశాలు సైతం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ కీ మద్దతు ఇస్తున్నాయని అన్నారు. పాకిస్తాన్ పైన భారత్ ఘన విజయం సాధించి
ఉగ్రవాదుల నెత్తుటితో భారత మాతకు వీర తిలకం దిద్దడమే ఆపరేషన్ సిందూర్ అని అన్నారు. ఈ యుద్ధంలో భారత్ సైన్యనికి, భారత భూబాగానికి, దేశ ప్రజలకు ఎటువంటి నష్టం జరగకూడదు అని ఆ మహా శివునికీ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు..

ఆంధ్రప్రదేశ్: భారతదేశం–పాకిస్తాన్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఢిల్లీలోని ఏపీ భవన్‌లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి సహాయం కోసం ప్రత్యేక నెంబర్లను అందుబాటులో ఉంచింది. మరోవైపు, దేశ రక్షణలో ప్రాణాలు కోల్పోయిన ఏపీ సైనికుడు మురళి నాయక్‌కు చంద్రబాబు నివాళులర్పించారు. రాష్ట్రంలో భద్రతా చర్యలపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని సీఎం ఆదేశించారు.




భారతదేశం పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలుగు ప్రజల అవసరం కోసం ఢిల్లీలోని ఏపీ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ఉద్రిక్తతల నేపథ్యంలో ఎలాంటి సమాచారం, సహాయం కావాల్సిన సంప్రదించటం కోసం ఏపీ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. 9871999430, 011–23387089, 98719 99053 కంట్రోల్ రూమ్ నంబర్లు అందుబాటులో ఉంచారు. అలాగే అదనపు సమాచారం కోసం డిప్యూటీ కమిషనర్ నంబర్ 98719 90081 లేదా లైజన్ ఆఫీసర్ నంబర్ 98183 95787ను సంప్రదించాలని అధికారులు సూచించారు. మరోవైపు ఇండియా పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఢిల్లీలో అధికారులు అప్రమత్తమయ్యారు. భద్రతను కట్టుదిట్టం చేశారు.

ఇండియా పాక్ ఉద్రిక్తతల వేళ.. దేశ రక్షణలో ఏపీకి చెందిన మురళి నాయక్ అనే జవాన్ వీరమరణం పొందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో చంద్రబాబు స్పందించారు. శ్రీ సత్యసాయి జిల్లా, పెనుకొండ నియోజకవర్గం, గోరంట్ల మండలానికి చెందిన మురళి నాయక్ అనే సైనికుడు ప్రాణాలు కోల్పోవడం విషాదకరమని .. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళి నాయక్‌కు నివాళులు అర్పిస్తున్నట్లు ట్వీట్ చేశారు. మురళి నాయక్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని చంద్రబాబు తెలియజేశారు.

మరోవైపు ఆపరేషన్ సిందూర్ తర్వాత ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. ఉన్నతాధికారులతో అత్యున్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో భద్రతా చర్యలు, ప్రజలు, సంస్థల రక్షణపైనా, వీఐపీల భద్రతపైనా సమీక్షించారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇంటిలిజెన్స్ చీఫ్ మహేష్ చంద్ర లడ్హాతో చర్చించారు. సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను సీఎం చంద్రబాబు నాయుడు ఈ సందర్భంగా సూచించారు.

మరోవైపు ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సెక్యూరిటీ విషయంలోనూ పటిష్ట చర్యలు తీసుకోవాలని డీజీపీ ఆదేశించారు. మరింత పటిష్టంగా భద్రతా చర్యలు ఉండాలని ఇంటలిజెన్స్ అండ్ సెక్యూరిటీ వింగ్ అధికారులను ఆదేశించారు. ఇక సెక్యురిటీ ప్రొటోకాల్స్ పూర్తి స్థాయిలో అమలు చేయాలని ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అధికారులకు స్పష్టం చేశారు. ప్రోటోకాల్స్ విషయంలో రాజీ వద్దని.. సీఎం జనంలోకి వెళ్లే సమయంలో చేయాల్సిన ప్రత్యేక ఏర్పాట్లు, పాటించాల్సిన నిబంధనలపై దృష్టి పెట్టాలని జిల్లా ఎస్పీలను డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాలు జారీ చేశారు.

# శాంతి చర్చలతోనే మావోయిస్టుల సమస్యకు పరిష్కారం.



**రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.**

**గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ వడ్ల శ్రీధర్ కు ఘన నివాళి.**

**ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు.**

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, మే 9:**






శాంతి చర్చలతోనే మావోయిస్టుల సమస్యకు పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మావోయిస్టులు మందుపాతర పేల్చిన ఘటనలో మృతి చెందిన పాల్వంచ మండల కేంద్రానికి చెందిన వడ్ల శ్రీధర్ అంత్యక్రియలను శుక్రవారం ప్రభుత్వం అధికారికంగా నిర్వహించింది. మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ షెట్కార్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఎస్పీ రాజేష్ చంద్ర కార్యక్రమంలో పాల్గొని, శ్రీధర్ మృతదేహానికి ఘనంగా నివాళులు అర్పించారు. శ్రీధర్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. పోలీసులు ఏఎస్పీ చైతన్య రెడ్డి నేతృత్వంలో గాల్లోకి కాల్పులు జరిపి నివాళులర్పించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ, శ్రీధర్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందన్నారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.2.17 కోట్లతో పాటు 300 గజాల స్థలం, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. మావోల ఏరివేతపై కేంద్రం కఠినంగా వ్యవహరిస్తోందని, చర్చలకు సిద్ధమని మావోయిస్టు పార్టీ కూడా ప్రకటించిందని మంత్రి తెలిపారు. గతంలో మావోలతో తామే చర్చలు జరిపామని, నాడు చర్చల్లో పాల్గొన్న జానారెడ్డి , కేకే లకు ప్రస్తుతం బాధ్యతలు అప్పజెప్పామన్నారు. చర్చలకు తాము సిద్ధమని, కాల్పుల విరమణకు మావోయిస్టులు సైతం ప్రకటించారన్నారు.

# పాక్ పై భారత్ "ధర్మయుద్ధం"

**వేగుచుక్క న్యూస్, హైదరాబాద్**

: ఉగ్రవాదులకు నిలయంగా మారిన పాకిస్తానపై భారత్ "ధర్మయుద్ధం" చేస్తుందని,
ఐక్యంగా భారత సైన్యానికి అండగా నిలబడుదాం అని జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. రాష్ట్రంలో నిర్వహించనున్న మిస్ వరల్డ్ పోటీలను వాయిదా వేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. దేశంలో యుద్ధ వాతావరణలో నెలకొన్న ఈ సమయంలో అందాల పోటీలు నిర్వహించడం సరికాదని, ఐపీఎల్ ను వాయిదా వేసినట్లుగా మిస్ వరల్డ్ పోటీలను కూడా వాయిదా వేయాలని సూచించారు. దేశంలో యుద్ధ వాతావరణ నెలకొంటే దేశంలో అందాల పోటీలు పెట్టారన్న అపవాదు తెలంగాణకు వస్తుందని అన్నారు. ఇది విజ్ఞత ప్రదర్శించాల్సిన సమయమని, తప్పుడు సంకేతాలకు తావునివ్వకూడదని అభిప్రాయపడ్డారు.
ఆపరేషన్ సిందూర్ కు మద్ధతుగా, భారత సైన్యానికి సంఘీభావంగా తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో శుక్రవారం ఇందిరా పార్కు నుంచి ఆర్టీసీ క్రాస్ రోడ్డు వరకు జరిగిన భారీ ర్యాలీకి ఎమ్మెల్సీ కవిత నాయకత్వం వహించారు. సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తున్న క్రమంలో పాకిస్తాన్ చేసిన దాడుల్లో వీరమరణం పొందిన సైనికుడు మురళీ నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ...ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్తాన్ లోని 9 ఉగ్రవాద స్థావరాలను దిగ్విజయంగా భారత సైన్యం ధ్వంసం చేసిందని ప్రశంసించారు. సైన్యం వల్ల మనకు రక్షణ కలుగుతుందని, కాబట్టి వారికి ధైర్యం, స్థైర్యాన్ని నింపడానికి ర్యాలీ చేశామని చెప్పారు. పాకిస్తాన్ మన దేశంలోని ఎయిర్ పోర్టులను టార్గెట్ చేసుకొని చేసిన దాడులకు భారత సైన్యం గట్టిగా తిప్పికొట్టిందని తెలిపారు. అన్ని జిల్లాల్లో ఇలాంటి ర్యాలీలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.





"ఇది ధర్మయుద్ధం. భారత్ ఎప్పుడూ తప్పు చేయదు. నీతి, నిజాయితీతోనే యుద్ధం చేస్తున్నాం. మనం పాకిస్తాన్ భూభాగంలోని సామాన్య ప్రజలను ఏమి అనలేదు. కేవలం ఉగ్రవాద స్థావరాలనే ధ్వంసం చేశాము." అని వ్యాఖ్యానించారు. మరోవైపు, విలేకరులు అడిగిన ఓ ప్రశ్నకు ఎమ్మెల్సీ కవిత సమాధానమిస్తూ.... ముఖ్యమంత్రికి రాష్ట్ర ఆదాయాన్ని పెంచడం రాకపోతే, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చే పరిస్థితి లేనప్పుడు పదవి నుంచి తప్పుకోవాలని సూచించారు. పరిపాలన చేతకాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులైన, ప్రజలైనా కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పొందుపర్చిన హామీలనే అమలు చేయాలని అడుగుతున్నారని, కానీ గొంతెమ్మ కోరికలు కోరడం లేదని స్పష్టం చేశారు. అన్నారు. ముఖ్యమంత్రి ఎప్పుడు ఏం మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదని, రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చే విధంగా సీఎం మాట్లాడడాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని విమర్శించారు.

# ఐపీఎల్ వాయిదా

దిల్లీ:ఇండియన్ ప్రిమియర్ లీగ్ తాత్కాలికంగా నిలిచిపోయింది. పాకిస్థాన్ ఉగ్రదాడులు, భారత్ స్పందనతో పరిస్థితులు ఉద్రిక్తంగా మారడంతో బీసీసీఐ లీగ్‌ను వారం రోజుల పాటు సస్పెండ్ చేసింది. అన్నింటికన్నా జాతీయ ప్రయోజనాలు ముఖ్యమని చెప్పింది. పొరుగు నగరాలు జమ్ము, పఠాన్‌కోట్‌లో వాయు దాడి హెచ్చరికల కారణంగా గురువారం ధర్మశాలలో పంజాబ్, దిల్లీ జట్ల మధ్య మ్యాచ్ అర్ధంతరంగా నిలిచిపోవడంతో టోర్నీ భవిష్యత్తుపై నీలినీడలు కమ్ముకున్న సంగతి తెలిసిందే. "మిగిలిన ఐపీఎల్‌ను వెంటనే వారం రోజుల పాటు సస్పెండ్ చేయాలని బీసీసీఐ నిర్ణయించింది" అని బీసీసీఐ కార్యదర్శి దేవ్‌జిత్ సైకియా ఓ ప్రకటనలో పేర్కొన్నాడు. "సంబంధిత అధికారులు, భాగస్వాములను సంప్రదించి, పరిస్థితులను సమగ్రంగా విశ్లేషించి కొత్త షెడ్యూలు, వేదికలకు సంబంధించి తదుపరి వివరాలను వెల్లడిస్తాం" అని చెప్పాడు. వాస్తవ షెడ్యూలు ప్రకారం ఐపీఎల్ ఈ నెల 25న కోల్‌కతాలో ముగియాల్సివుంది. శుక్రవారం జరగాల్సిన లఖ్‌నవూ, బెంగళూరు మ్యాచ్ సహా టోర్నీలో ఇంకా 16 మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. "భారత ప్రభుత్వం, సాయుధ దళాలు, దేశ ప్రజలకు సంఘీభావాన్ని ప్రకటిస్తున్నాం" అని ప్రకటనలో బీసీసీఐ పేర్కొంది. ఈ దేశానికి క్రికెట్ అంటే ఎంత ఇష్టమున్నా.. దేశ సౌర్వభౌమాధికారం, సమగ్రత, భద్రత కన్నా ఆట ఎక్కువ కాదని బోర్డు అభిప్రాయపడింది. ఏప్రిల్ 22న పహల్గాంలో ఉగ్రదాడిలో 26 మంది మరణించిడంతో తీవ్రంగా స్పందించిన భారత్.. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాదుల స్థావరాలపై మిసైల్ దాడులు చేసిన సంగతి తెలిసిందే. రెండు దేశాల మధ్య ఘర్షణతో ఐపీఎల్‌లో ఆడుతోన్న విదేశీ ఆటగాళ్లు ఆందోళనకు గురయ్యారు. వచ్చే కొన్ని రోజుల్లో వాళ్లు స్వదేశానికి వెళ్లిపోనున్నట్లు సమాచారం. నిరుడు వేలంలో 10 ఫ్రాంఛైజీలు మొత్తం 62 మంది విదేశీ ఆటగాళ్లను కొనుక్కున్నాయి. "ముందు దేశం" అని లీగ్ సస్పెన్షన్ అనంతరం లఖ్‌నవూ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.



# గిరిజనులు రేవంత్ సర్కార్ తీపి కబురు..

అవకాడో, వెదురు, దానిమ్మ, డ్రాగన్ ఫ్రూట్, అంజీర్ వంటి లాభదాయకమైన పంటల సాగు, ప్రకృతి వ్యవసాయంపై గిరిజనులకు అవగాహన కల్పించనున్నట్లు వెల్లడించారు. ఐటీడీఏ ప్రాజెక్టు, విద్యుత్, ఉద్యానవన శాఖల అధికారులు ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో కీలక పాత్ర పోషిస్తారని భట్టి విక్రమార్క తెలిపారు.



తెలంగాణ: గిరిజనులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శుభవార్త తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూ.12,600 కోట్లతో 'ఇందిరా సౌరగిరి జలవికాస పథకం' ప్రారంభించనుందని అన్నారు. ఈ నెల 18న నాగర్‌కర్నూల్‌లో సీఎం రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభిస్తారని చెప్పారు. ఐదేళ్లలో 2.10 లక్షల మంది గిరిజన రైతులకు 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందించటమే ఈ పథకం లక్ష్యమన్నారు.

తెలంగాణ సర్కార్ గిరిజనులకు గుడ్‌న్యూస్ చెప్పింది. వారి కోసం కొత్త పథకం ప్రారంభించనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. తమ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న 'ఇందిరా సౌరగిరి జలవికాస పథకం' గిరిజనుల ఆర్థిక స్వావలంబనకు గొప్ప అవకాశమని చెప్పారు. నాగర్‌కర్నూల్ జిల్లా మన్ననూరులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 18న ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారని వెల్లడించారు. సచివాలయంలో గురువారం ఈ పథకంపై జరిగిన సమీక్షా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. గిరిజనులకు ఆర్‌వోఎఫ్ఆర్ చట్టం కింద కేటాయించిన భూములను పూర్తిస్థాయిలో సాగులోకి తెచ్చి వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించిందని తెలిపారు.

ఈ పథకం కోసం ప్రభుత్వం రూ.12,600 కోట్లు కేటాయించిందని భట్టి వెల్లడించారు. రాబోయే ఐదేళ్లలో 2.10 లక్షల మంది రైతులకు 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడానికి ఈ పథకం ఉపయోగపడుతుందన్నారు. పోడు భూములను సాగు చేయడానికి ఇంత భారీ మొత్తంలో నిధులు కేటాయించిన రాష్ట్రం భారతదేశంలో మరేదీ లేదని ఆయన అన్నారు. ఈ పథకం కింద ఎంపిక చేసిన గ్రామాల్లో జల వనరుల కోసం జియోలాజికల్ సర్వేలు, బోర్లు వేయడం, సోలార్ పంపుసెట్లు అమర్చడం, ప్లాంటేషన్, డ్రిప్ ఇరిగేషన్ వంటి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. అవకాడో, వెదురు, దానిమ్మ, డ్రాగన్ ఫ్రూట్, అంజీర్ వంటి లాభదాయకమైన పంటల సాగు, ప్రకృతి వ్యవసాయంపై గిరిజనులకు అవగాహన కల్పించనున్నట్లు వెల్లడించారు. ఐటీడీఏ ప్రాజెక్టు, విద్యుత్, ఉద్యానవన శాఖల అధికారులు ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో కీలక పాత్ర పోషిస్తారని భట్టి విక్రమార్క తెలిపారు.

ఈ సమీక్షా సమావేశంలో ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్, డిప్యూటీ సీఎం ప్రత్యేక కార్యదర్శి కృష్ణ భాస్కర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ పథకం ద్వారా గిరిజన రైతుల సాగునీటి సమస్య పరిష్కారం అవ్వడమే కాక.. వారి ఆర్థిక స్థితిగతులు కూడా మెరుగుపడతాయని ప్రభుత్వం భావిస్తోంది.

# ఇండియా-పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తతలు..

తెలంగాణ: పహల్గాం దాడికి ప్రతిస్పందనగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టటం, ఆ తర్వాత పాక్ డ్రోన్ల దాడితో సరిహద్దుల్లో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. దీన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు సరికొత్త దందాకు తెరలేపారు. విరాళాల పేరుతో మోసాలకు పాల్పడుతున్నారు. ఆర్మీ అధికారులమని చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నారు. ఇలాంటి నకిలీల పట్ల అప్రమత్తంగా ఉండాలని, విరాళాలు పంపే ముందు నిజానిజాలు తెలుసుకోవాలని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ సూచించారు.

భారత్- పాకిస్తాన్ సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. ఇటీవల జరిగిన పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సింధూర్' చేపట్టగా.. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్ర స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో దాదాపు 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. దీనికి ప్రతిస్పందనగా.. పాకిస్తాన్ భారత భూభాగంలోని సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని క్షిపణులు,డ్రోన్లతో దాడులకు ప్రయత్నించింది. అయితే భారత భద్రతా దళాలు పాకిస్తాన్ ప్రయత్నాలను సమర్థవంతంగా తిప్పికొట్టాయి.



ఈ పరిణామాల నేపథ్యంలో రెండు దేశాల మధ్య తీవ్రమైన ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సరిహద్దు ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు.

అయితే భారత్-పాకిస్తాన్ సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్తతలను సైబర్ నేరగాళ్లు సొమ్ము చేసుకునేందుకు సిద్ధమయ్యారు. ప్రజల భయాందోళనలను ఆసరాగా చేసుకుని కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారు. ఈ నేపథ్యంలో టీజీఎస్ఆర్టీసీ ఎండీ, వీసీ సజ్జనార్ శుక్రవారం 'ఎక్స్' వేదికగా ప్రజలను అప్రమత్తం చేశారు.

సరిహద్దుల్లోని ఉద్రిక్త పరిస్థితులను వివరిస్తూ చేస్తూ, సైబర్ నేరగాళ్లు ఆర్మీ అధికారులమని నమ్మబలుకుతూ విరాళాలు అడుగుతున్నారని సజ్జనార్ తెలిపారు. ఇలాంటి నకిలీ ఆర్మీ అధికారుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి విరాళాల సందేశాలను గుడ్డిగా నమ్మి డబ్బులు పంపవద్దని ఆయన సూచించారు.

కేంద్ర ప్రభుత్వానికి చెందిన సైబర్ దోస్త్ విడుదల చేసిన ఒక ఫోటోను సజ్జనార్ షేర్ చేశారు. ఆ ఫోటోలో, కేంద్ర బలగాల పేరుతో కొందరు మోసగాళ్లు నకిలీ విరాళాలు సేకరిస్తున్నారని హెచ్చరించారు. ఎవరైనా విరాళం అడిగితే, నిజమైనదేనా అని పూర్తిగా విచారించుకోవాలని సూచించారు.

సైబర్ నేరాల పట్ల ఆర్టీసీ ఎండీ సజ్జనార్ చేస్తున్న నిరంతర కృషిని పలువురు ప్రశంసిస్తున్నారు. ఉద్రిక్త పరిస్థితుల్లోనూ ప్రజలను చైతన్యవంతులను చేస్తున్న ఆయన ప్రయత్నం అభినందనీయమని కొనియాడుతున్నారు.

# హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీలు జరిగేనా..?





తెలంగాణ: భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో తెలంగాణలో జరగనున్న మిస్ వరల్డ్ పోటీల నిర్వహణ సందిగ్ధంలో పడింది. ఇప్పటికే 109 దేశాల నుంచి అందాల భామలు నగరానికి చేరుకున్నప్పటికీ.. మరికొందరు కూడా నగరానికి రావాల్సి ఉంది. అయితే విమాన సర్వీసుల్లో అంతరాయాలు ఏర్పడే అవకాశం ఉంది. ఇక వారికి భద్రత కల్పించటం తెలంగాణ పోలీసులకు పెద్ద సవాలుగా మారింది. దీంతో కేంద్రం సూచనల మేరకు నడుచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకార చర్యగా భారత ప్రభుత్వం 'ఆపరేషన్ సింధూర్' చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ ఆపరేషన్‌లో భారత బలగాలు పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేశాయి. దీనికి ప్రతిస్పందనగా.. పాకిస్తాన్ భారత భూభాగంలోని సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని క్షిపణులు, డ్రోన్లతో దాడులకు ప్రయత్నించింది. భారత భద్రతా దళాలు పాకిస్తాన్ దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టాయి. అంతేకాకుండా, పాకిస్తాన్ వైమానిక రక్షణ వ్యవస్థలను లక్ష్యంగా చేసుకుని ఎదురు దాడులు చేశాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ఇరు దేశాల మధ్య తీవ్రమైన ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సరిహద్దు ప్రాంతాల్లో భద్రత కట్టుదిట్టం చేశారు. అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు.

ఇదిలా ఉండగా.. తెలంగాణలో 72వ మిస్ వరల్డ్-2025 పోటీలు మొట్టమొదటిసారిగా జరుగుతున్నాయి. ఈ పోటీలు భారతదేశానికి, అలాగే తెలంగాణ రాష్ట్రానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపును తీసుకురానున్నాయి. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మే10న ప్రారంభం కానుండగా.. గురువారం సాయంత్రం వరకు 109 దేశాల నుంచి మిస్ వరల్డ్ పోటీదారులు, నిర్వాహక బృందం, సిబ్బంది హైదరాబాద్ చేరుకున్నారు. భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఇప్పుడు మిస్ వరల్డ్ పోటీల నిర్వహణ సందిగ్ధంలో పడింది. విమాన సర్వీసుల మార్పులు, రద్దుల ప్రభావం పోటీలపై ఉండనుంది.

116 దేశాల నుండి వచ్చే అందాల పోటీదారులకు, స్పాన్సర్లకు, అంతర్జాతీయ మీడియాకు పూర్తి స్థాయి భద్రత కల్పించడం అతిపెద్ద సవాలుగా మారింది. ముఖ్యంగా హైదరాబాద్‌లోని వ్యూహాత్మక ప్రదేశాలు, సాధారణ ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, వీరికి కూడా రక్షణ కల్పించాల్సి ఉంటుంది. మూడు వారాల పాటు ఇంత పెద్ద సంఖ్యలో అంతర్జాతీయ అతిథులకు భద్రత కల్పించడం పోలీసు యంత్రాంగానికి పెనుభారంగా మారవచ్చు. షెడ్యూల్ ప్రకారం పోటీదారులు నాగార్జునసాగర్, చార్మినార్, వరంగల్, యాదగిరిగుట్ట వంటి సుదూర ప్రాంతాల్లో పర్యటించాల్సి ఉంది. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఈ ప్రాంతాల్లో వారికి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయటం కష్టమైన పని నిపుణులు అంటున్నారు. భారత్-పాక్ ఉద్రిక్తతల కారణంగా విమాన మార్గాలు మారే లేదా సర్వీసులు రద్దయ్యే అవకాశం ఉంది. ఇది మిస్ వరల్డ్ పోటీదారుల రాకపోకలపై ప్రభావం చూపవచ్చు. కొందరు మధ్యలో చేరుకునేలా ఏర్పాట్లు చేసుకున్నప్పటికీ.. హఠాత్తుగా ఏర్పడే అంతరాయాల వల్ల షెడ్యూల్‌లో మార్పులు చేయాల్సి రావచ్చు. పాకిస్థాన్‌లోని అమెరికా పౌరుల విషయంలో ట్రంప్ చేసిన సూచనల నేపథ్యంలో.. ఇతర దేశాలు కూడా తమ పౌరుల భద్రత గురించి ఆందోళన చెందుతున్నాయి. ఇది మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్‌పై ఒత్తిడి పెంచే అవకాశం ఉంది.

తెలంగాణ ప్రభుత్వం భద్రతా చర్యలు చేపట్టినప్పటికీ.. హైదరాబాద్‌లోని కీలక సంస్థలు, ప్రజల రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది. మూడు వారాల పాటు పూర్తి భద్రత కల్పించడం సవాలుగా మారింది. ఈ నేపథ్యంలో పోటీల కొనసాగింపుపై కేంద్రం సూచనల మేరకు నడుచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

# మాట నిలబెట్టుకున్న కలెక్టరమ్మ..



నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తన మాట నిలబెట్టుకున్నారు. పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన మదుగులపల్లి కేజీబీవీ విద్యార్థిని పుట్ల ప్రసన్నకు ఉచిత విమాన టికెట్ అందించారు. 600 మార్కులకు 563 సాధించిన ప్రసన్న మే 17న తొలిసారిగా విమానంలో విశాఖపట్నం వెళ్లనుంది. బాలికల విద్యను ప్రోత్సహించేందుకు కలెక్టర్ ఈ మేరకు ప్రోత్సహకాన్ని ప్రకటించారు. నల్గొండ జిల్లాకు చెందిన కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయానికి విద్యార్థిని తొలిసారిగా విమానం ఎక్కనుంది. బాలికల విద్యను ప్రోత్సహించేందుకు, పరీక్షల్లో మంచి మార్కులు సాధించేందుకు పదో తరగతి పరీక్షల ముందు జిల్లా ఇలా త్రిపాఠి కేజీబీవీ విద్యార్థినులకు ఓ హామీ ఇచ్చారు. టెన్త్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినిని తన సొంత ఖర్చులతో విమానంలో పంపిస్తానని ప్రకటించారు. ఇచ్చిన హామీ మేరకు ఇటీవల విడుదలైన టెన్త్ పరీక్షా ఫలితాల్లో సత్తా చాటిన మదుగులపల్లికి చెందిన పుట్ల ప్రసన్న అనే విద్యార్థినికి విమాన టికెట్ అందించారు.

మే 17న విద్యార్థిని తొలిసారిగా విమానం ఎక్కి విశాఖపట్నం వెళ్లనుంది. అక్కడ మూడు రోజుల పాటు గడపనుంది. కాగా, ప్రసన్న 600 మార్కులకు గాను 563 మార్కులు సాధించి జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసన్నను అభినందించారు. టెన్త్ పరీక్షలకు ముందు కనగల్‌లోని పాఠశాలను సందర్శించి నప్పుడు కలెక్టర్ ఈ హామీ ఇచ్చారు. కేజీబీవీల్లో చదివే విద్యార్థినులను ప్రోత్సహించడానికి పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించిన వారికి విమాన టికెట్ ఫ్రీగా స్పాన్సర్ ఇస్తానని హామీ ఇచ్చారు.

ఈ మేరకు ప్రసన్నతో పాటు మదుగులపల్లి ప్రత్యేక అధికారి కె. సునీత కూడా విశాఖ వెళ్లనున్నారు. ఈ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లన్నీ కలెక్టరే స్వయంగా చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.. పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించడం చాలా ముఖ్యమని అన్నారు.

దీనివల్ల మిగతా విద్యార్థులు కూడా కష్టపడి చదవడానికి ప్రేరణ పొందుతారని చెప్పారు. ప్రసన్న చాలా కష్టపడి చదివి మంచి మార్కులు సాధించిందని అభినందించారు. ప్రసన్నకు విమాన ప్రయాణం ఒక మంచి అనుభూ తిని ఇస్తుందన్నారు. ఇదిలా ఉండగా.. యాదాద్రి భువనగిరి కలెక్టర్ హనుమంత రావు గురువారం (మే 8) సంస్థాన్ నారాయణపూర్ ఎస్సీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల వార్డెన్‌ను ఘనంగా సన్మానించారు. ఆ పాఠశాల పదో తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించినం దుకు, 95 శాతం మార్కులు సాధించిన హాస్టల్ విద్యార్థికి మార్గనిర్దేశం చేసినందుకు ఆయనను అభినందించారు.

# ఉద్యోగంలో చేరిన తొలిరోజే..

హైదరాబాద్: ఉద్యోగంలో చేరిన తొలిరోజే ఓ యువకుడు సంస్థకు టోపీ పెట్టాడు. బేగంపేటలోని జెప్టో కార్యాలయంలో స్టోర్‌ప్యాకర్ గా చేరిన యువకుడు గుట్టు చప్పుడు కాకుండా రెండు ఐఫోన్‌లు కొట్టేశాడు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యాడు. సీసీటీవీ పరిశీలించిన స్టోర్ యాజమాన్యం చోరీ జరిగిందని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

'నమ్మినానపోస్తే పుచ్చి బూరలైనట్లుంది' మనోడి కథ. పాపం ఉపాధి లేదని ఉద్యోగం ఇస్తే.. అన్నం పెట్టాలనుకున్న సంస్థకే సున్నం పెట్టేందుకు ప్రయత్నించాడు. కొలువులో చేరిన తొలిరోజే తన 'చేతి'వాటం చూపించాడు. గుట్టు చప్పుడు కాకుండా సైలెంట్‌గా పని కానిచ్చేశాడు. లక్షల విలువైన రెండు యాపిల్ ఐఫోన్లు కొట్టేశాడు. హైదరాబాద్ బేగంపేటలోని ఓ ప్రముఖ ఆన్‌లైన్ నిత్యావసరాల సంస్థ కార్యాలయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. స్టోర్‌ప్యాకర్‌గా విధుల్లోకి చేరిన మరుక్షణమే రెండు విలువైన ఐఫోన్‌లను కొట్టేశాడు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాలానగర్ ప్రాంతానికి చెందిన గౌతమ్ అంకిత్ ఈ నెల 3న బేగంపేటలోని ఎఫ్‌డీఆర్‌ఆర్‌డీ టవర్స్‌లో ఉన్న జెప్టో కార్యాలయంలో స్టోర్‌ప్యాకర్‌గా విధుల్లో చేరాడు. కార్యాలయాన్ని ఒకసారి పరిశీలిస్తానని చెప్పి లోపలికి వెళ్లిన అతడు.. అక్కడ స్టోర్ చేసి పెట్టిన రెండు ఖరీదైన ఐఫోన్‌లను చాకచక్యంగా కొట్టేశాడు. ఆ తర్వాత అక్కడి నుంచి వెళ్లిపోయిన గౌతమ్.. తిరిగి విధులకు రాలేదు. కొద్దిసేపటి తర్వాత స్టోర్‌లో నిర్వహించిన ఆడిట్‌లో రెండు ఐఫోన్‌లు కనిపించకపోవడంతో నిర్వాహకులు అప్రమత్తమయ్యారు. వెంటనే సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించారు. అందులో గౌతమ్ అంకిత్ ఆ సెల్‌ఫోన్‌లను దొంగిలించడం స్పష్టంగా కనిపించింది. దీంతో వెంటనే వారు బేగంపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేస నమోదు చేసుకున్న పోలీసులు గౌతమ్ అంకిత్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద ఉన్న రెండు ఐఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

కాగా, ఇటీవల హైదరాబాద్ నగరంలో ఇలాంటి చోరీలు పెరిగిపోతున్నాయి. ఉద్యోగం కోసం వచ్చిన వారు నమ్మకాన్ని వమ్ము చేస్తూ ఇలాంటి నేరాలకు పాల్పడుతుండటం ఆందోళన కలిగిస్తోంది. కొన్ని రోజుల క్రితం ఓ ప్రైవేటు ఆసుపత్రిలో నర్సుగా చేరిన మహిళ రోగుల వద్ద నుంచి నగలు, డబ్బులు దొంగిలించిన ఘటన మరవకముందే ఈ కొత్త ఉదంతం వెలుగులోకి రావడం గమనార్హం. ఉద్యోగం పేరుతో మోసాలకు పాల్పడే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# కన్నవాళ్లని, కడుపున పుట్టిన వాళ్లను వదిలి విధులకు





తెలంగాణ: ఇప్పటికి కూడా మన దేశంలో సైనికులుగా పనిచేసేందుకు చాలా కుటుంబాలు ఇష్టపడకపోయినా, కొందరు మాత్రం దేశభక్తితో తమ పిల్లలను పంపుతున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని గౌరిట గ్రామంలోని 42 మంది జవాన్లు దేశం కోసం ప్రాణాలర్పించడానికి సిద్ధంగా ఉన్నారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో సెలవులు రద్దు కావడంతో జవాన్లు విధులకు హాజరయ్యేందుకు వెళ్తున్నారు. ఇలాంటి ఉద్రిక్త పరిస్థితుల్లో కూడా కన్నవాళ్లని, కడుపున పుట్టిన వాళ్లని వదిలి విధి నిర్వహణ కోసం వెళ్తున్నారు. ఈ క్రమంలో ఒక జవాను తన పిల్లలకు వీడ్కోలు పలుకుతున్న దృశ్యం అందరినీ కదిలిస్తోంది. ఇప్పటికి కూడా మన దేశంలో చాలా కుటుంబాలు తమ పిల్లలను ఆర్మీకి పంపాలంటే ఇష్టపడరు. నిత్యం ప్రమాదాలతో చెలగాటం వద్దు అనుకుంటారు. ఉన్నంత కాలం బిడ్డలు తమ కళ్ల ముందే ఉంటే చాలనుకుంటారు. మరి అందరూ అలా ఆలోచిస్తే దేశ భద్రత ఎలా.. ఈ రోజు.. ఈ క్షణం మన ఇంత ప్రశాంతంగా ఉన్నామంటే అందుకు కారణం సరిహద్దులో ఉన్న సైనికులు.. వారిని దేశ రక్షణ విధులకు పంపిన కుటుంబాల త్యాగం. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ప్రస్తుతం దేశంలో ఉద్రిక్త వాతావరణం ఉంది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ వల్ల భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో తమ బిడ్డలకు వీర తిలకం దిద్ది యుద్ధభూమికి సాగనంపుతున్నారు కొందరు మాతృమూర్తులు. కన్నవాళ్లని, కడుపునపుట్టిన వాళ్లని వదిలి దేశసేవ కోసం విధులకు హాజరవుతున్న ఆర్మీ జవాన్లకు సెల్యూట్ చేస్తున్నారు.

నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం గౌరిట గ్రామంలో సుమారు 42 మంది ఆర్మీ జవాన్లున్నారు. వారితో పాటు మండలంలో మరో ఇరవై మంది జవాన్లు ఉన్నారు. వీరంతా దేశంలోని వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం భారత్-పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడతో.. గ్రామంలోని ఆర్మీ కుటుంబాల స్పందన తెలుసుకోగా అందరి నోటా ఒకే మాట 'దేశం కోసం దేనికైనా సిద్ధం' అంటున్నారు. వారి కుటుంబ సభ్యులు దేశ రక్షణలో ఉన్నారని గర్వంగా చెబుతున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని కొందరు ప్రస్తుత పరిస్థితి మీద స్పందిస్తూ.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.గౌరిట గ్రామానికి చెందిన మతీన్ కుంటుంబం ఇద్దరు ఆర్మీ జవాన్లు ఉన్నారు. అన్నాతమ్ముళ్లు.. ఆర్మీజవాన్లు నదీమోద్దీన్, సమీరోద్దీన్‌లు ఆర్మీ జవాన్లుగా విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం పరిస్థితిపై మతీన్ స్పందిస్తూ.. ముష్కరులకు మద్దతిస్తూ.. ఆశ్రయమిస్తున్న పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పి తీరాల్సిందే. భారత్ పేరు వింటేనే భయపడేలా చేయాలి. మా అన్న, తమ్ముడు ఇద్దరు ఆర్మీ జవాన్లుగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఎప్పటికప్పుడు వారి యోగక్షేమాలు మాకు తెలిజేస్తూనే ఉన్నారు. మమ్మల్ని కన్నవాళ్లకు నేను అండగా ఉంటే.. కోట్లాదిమంది భారతీయులకు రక్షణగా మా అన్న, తమ్ముడున్నారు అంటూ గర్వంగా చెప్పుకొచ్చాడు మతీన్.

# ఇటుకలు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు..

ఇటీవల కాలంలో నిర్మాణ ఖర్చులు భారీగా పెరగడంతో పేదలకు ఇల్లు కట్టడం కష్టంగా మారింది. ఇందిరమ్మ పథకంలో ప్రభుత్వం రూ. 5 లక్షలు మంజూరు చేస్తున్నా.. అది సరిపోదని లబ్ధిదారుల ఆందోళనలు ఉన్నాయి. అయితే వేదాన్ ఇన్‌ఫ్రా టెక్ అనే స్టార్టప్ కంపెనీ షేర్ వెల్ టెక్నాలజీ ఉపయోగించి అల్యూమినియం ఫ్రేమ్ వర్క్, కాంక్రీట్ గోడలతో 15 రోజుల్లోనే 400 ఎస్ఎఫ్‌టీ ఇల్లు నిర్మించింది.

ఒక ఇల్లు నిర్మించడం లేదా ఒకరి వివాహం జరిపించడం అనేవి చాలా కష్టమైన పనులు. రెండింటికీ చాలా ప్రణాళిక, శ్రమ, సమయం, డబ్బు అవసరం. చిన్న చిన్న విషయాల దగ్గర నుండి పెద్ద పెద్ద నిర్ణయాల వరకు ఎన్నో అడ్డంకులు ఎదురవుతాయి. ప్రస్తుతం నిర్మాణ ఖర్చులు బాగా పెరిగిపోయాయి. దీంతో అనుకున్న బడ్జెట్‌లో ఇల్లు పూర్తి చేయడం చాలా మందికి సవాలుగా మారుతోంది. సిమెంట్, ఇనుము, ఇటుకలు వంటి వాటి ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఇక తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద రూ. 5 లక్షల మంజూరు చేస్తోంది. అయితే ఈ డబ్బులతో ఇంటి నిర్మాణం ఎలా అని చాలా మంది లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు.

ప్రభుత్వం మంజూరు చేసే రూ. 5 లక్షలతోనే అద్భుతమైన ఇల్లు నిర్మించింది ఓ స్టార్టప్ కంపెనీ. కేవలం ఆరుగురు కార్మికులతో.. 15 రోజుల్లోనే 75 చదరపు గజాల్లో ఇందిరమ్మ ఇల్లు నిర్మించారు. వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా.. తెలంగాణ హౌసింగ్ డిపార్ట్‌మెంట్ పర్యవేక్షణలో ఒక ప్రైవేట్ కంపెనీ ఇది చేసి చూపించింది. ఇప్పటికే నాలుగు మోడల్ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసిన ఈ సంస్థ.. లబ్ధిదారులతో ఒప్పందాలు కుదుర్చుకోవడానికి సిద్ధమవుతోంది. సంగారెడ్డి జిల్లాలోని పఠాన్‌చెరు నియోజకవర్గంలోని జిన్నారం ఎంపీడీవో కార్యాలయంలో ఈ ప్రైవేట్ కంపెనీ నిర్మించిన మోడల్ హౌస్ ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

హౌసింగ్ డిపార్ట్‌మెంట్ అధికారుల పర్యవేక్షణలో.. నాలుగు నియోజకవర్గాల్లో ఈ కంపెనీ నాలుగు మోడల్ ఇళ్లను పూర్తి చేసింది. నాగర్ కర్నూల్, మెదక్ జిల్లాల్లో రెండూ, కామారెడ్డి జిల్లాలో ఒకటి, సంగారెడ్డి జిల్లా పఠాన్ చెరువు నియోజకవర్గంలో ఒక మోడల్ హౌస్‌ను ఆయా ఎంపీడీవో కార్యాలయాల్లో నిర్మించారు. ఆరుగురు కార్మికులు రోజుకు 16 గంటలు పని చేసి ఈ ఇళ్ల నిర్మాణం పూర్తి చేశారు. ఈ ఇళ్ల జీవితకాలం 30 సంవత్సరాలు ఉంటుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో పూర్తయిన ఈ ఇళ్లను త్వరలో మంత్రుల చేతుల మీదుగా ప్రారంభించ డానికి హౌసింగ్ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

అధునాతన షేర్ వెల్ టెక్నాలజీతో హైదరాబాద్‌లోని సనత్ నగర్‌కు చెందిన వేదాన్ ఇన్ ఫ్రా టెక్ కంపెనీ 2018 నుండి అల్యూమినియం ఫ్రేమ్ వర్క్ షీట్‌లను తయారు చేసి నిర్మాణ సంస్థలకు సరఫరా చేస్తోంది. హైదరాబాద్‌లో 30, 40 అంతస్తులతో నిర్మించే హైరైజ్ అపార్ట్‌మెంట్లు, విల్లాలను ఇదే షేర్ వెల్ టెక్నాలజీతో ఇటుకలు లేకుండా అల్యూమినియం ఫ్రేమ్ వర్క్, కాంక్రీట్ గోడలతో నిర్మిస్తున్నారు. ఈ టెక్నాలజీతో ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే తక్కువ సమయంలో ఇళ్లు నిర్మించి ఇస్తామని హౌసింగ్ కార్పొరేషన్‌కు కంపెనీ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రభుత్వం అంగీకరించడంతో ఈ ఏడాది మార్చిలో మండల కేంద్రాల్లో నిర్మిస్తున్న మోడల్ హౌస్‌లలో కొన్నింటి నిర్మాణ బాధ్యతలను ఈ కంపెనీకి అప్పగించింది. ఈ క్రమంలో కంపెనీ నాలుగు ఇళ్లను పూర్తి చేసింది. పఠాన్ చెరు మోడల్ హౌస్ నిర్మాణం చూసిన పలువురు లబ్ధిదారులు తమకు కూడా అలాంటి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కంపెనీని సంప్రదిస్తున్నారు. మాదారం గ్రామంలో ఏకంగా 20 నుంచి 30 మంది తమ ఇళ్ల నిర్మాణ బాధ్యతలను ఈ కంపెనీకి అప్పగించారు. ఇందిరమ్మ ఇళ్లను 400 ఎస్ఎఫ్‌టీతో ఒక బెడ్‌రూమ్, కిచెన్, హాల్, రెండు బాత్‌రూమ్‌లతో 75 గజాల స్థలంలో నిర్మిస్తున్నారు. 400 ఎస్ఎఫ్‌టీ- 600 ఎస్ఎఫ్‌టీ వరకు నిర్మించుకోవచ్చని అయితే అందుకు కొంత ఎక్కువ ఖర్చు అవుతుందని సంస్థ తెలిపింది. 120 గజాల స్థలంలో 600 ఎస్ఎఫ్‌టీతో ఇంటి నిర్మాణం చేయాలని సూచిస్తున్నారు. ప్రస్తుతం తాము 400 ఎస్ఎఫ్‌టీతో మోడల్ హౌస్ నిర్మించామని.. సెల్ఫ్‌లు, సజ్జలు, డాబా మీదకు వెళ్లేందుకు అయ్యే ఖర్చును త్వరలో ఖరారు చేస్తామని చెప్పారు. లబ్ధిదారులు అంగీకరిస్తే వారికి నచ్చిన విధంగా నిర్మించి ఇస్తామని చెబుతున్నారు.